Annexure-1

## Glorious SKBRC Alumnae Association

మన కాలేజీ వైభవం ఆనాటి పాలక వర్గం నిబద్ధత లో ఉంది

ఉపన్యాసకుల బోధనా చాతుర్యం లో ఉండేది.

ప్రిన్సిపాల్స్  పెద్దాడ రామచంద్ర రావు GP రమేశం  గారి లాంటి వారు గరిపిన క్రమ శిక్షణ లో ఉండేది

విద్యార్థుల ప్రతిభా పాటవాల వలన వచ్చింది.

మరి.. ఆవైభవం ఇప్పుడు ఎందుకు లేదు ? ఎలా పోయింది ??

కారణాలు చాలానే ఉన్నాయి. ముఖ్యమైనవి మాత్రం  ....

వ్యవస్థలో వచ్చిన మార్పులను గమనించక పోవడం .
EAMCET రావడం తో విద్యార్థులు సాంకేతిక విద్య వైపు పరుగులు తీయడం మొదలు పెట్టారు   విద్యార్థుల తల్లి తండ్రులు కూడా వారి పిల్లల మార్కులు , రాంకుల మీదనే దృష్టి నిలుప సాగారు . క్రీడలు, సాంస్కృతిక శిక్షణ లకు మన్నన పోయింది.
అప్పుడు...విజృంభించిన కార్పోరేట్ కాలేజీల పోటీ  తట్టుకో లేనంత  పెరిగి పోయింది.
పాలకవర్గం కొన్ని కొత్త కోర్సులను ప్రవేశ పెట్టి చికిత్స కొనసాగించింది   .  కాలేజీకి కొత్త ఊపిరులు పోసింది
కానీ 2021 లో ప్రభుత్వ సహాయం నిలిచి పోయి పరిస్థితులు మళ్ళీ  చేజారి పోవడం మొదలైంది.

**పూర్వ విద్యార్థుల ప్రయత్నం :**

కొందరు పూర్వ విద్యార్థులు   కాలేజీకి పూర్వ వైభవం తేగలమా ? ఎలా ?? అని ఆలోచనలు మొదలు పెట్టారు.
పది మంది సభ్యులతో ఒక Think Tank  ని form చేసారు.నెల రోజులు కష్ట పడి వాళ్ళు కొన్ని సూచనలు చేసారు.
వారి ప్రణాళిక ప్రకారం సంస్కరణ రెండు భాగాలు గా జరగాలి.

1 Faculty Development
2. Student in-take Qualty improvements

ఒకవిధంగా ఇవి రెండు Inter dependents.

మనకున్న పరిమితుల్లో ఎక్కడ మొదలు పెట్టలి?

Mission Bring back Glory

కొంత చర్చ తరువాత కాలేజీ లో చదివుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను మెరుగు పరచే కొన్ని నైపుణ్యాలను ను నేర్పాలని అందుకు కాలేజీ ఆవరణ లో ఒక Skill Development center ను నెలకొల్పాలని నిర్ణయించాము.

ఈ Project లో పూర్వ విద్యార్థుల సంఘం తో బాటు కాలేజీ పాలక వర్గం మరియూ ఉపన్యాసకులు భాగస్వామ్యం వహిస్తారు.

కాలేజీ పాలకవర్గంప్రతినిధి ఒకరు, కాలేజీ faculty ప్రతినిధి ఒకరు పూర్వ విద్యార్థుల సంఘ పాలక వర్గం లో సభ్యులు గా ఉంటారు.

దీని కార్య నిర్వాహణ పారదర్శకతతో పరస్పర గౌరవం ,విశ్వాసం ప్రాతిపదికగా జరుగుతుంది..

ఇక్కడ పూర్వ విద్యార్థులు అంటే .. వ్యక్తులు కాదు అది ఒక సమూహ శక్తి !

చిరకాలం కొనసాగే ఉద్దేశ్యం తో దీనిని వ్యవస్థీకృతంచెయ్యాలి.

ఇది కాలేజీ పాలక వర్గానికి అనుబంధంగా పని చేస్తుంది కానీ వారి విషయాల్లో తల దూర్చదు.

పూర్వ విద్యార్థుల సంఘం కాలేజీ పాలక వర్గం నుంచి క్రింది మూడు అంశాల్లో సహకారం కోరుకుంటుంది.

1. ముందు, ముందు ఎన్ని కొత్త సంఘాలు వచ్చిన కాలేజీ ఆమోదం పొందిన సంఘంగా ఇది ఒక్కటే ఉండాలి.
2. మా కార్యక్రమాలకు అవసరమైన ఆర్థికేతర వసతులను కాలేజీ యాజమాన్యం కల్పించాలి.
3. పూర్వ విద్యార్థుల సంఘం సమీకరించిన నిధుల ముందుగా నిర్ధారించిన కార్యక్రమాలకు ప్రణాళికాబద్ధంగా మాత్రమే వినియోగిస్తాము. ఆ నిధులు పూర్వ విద్యార్థుల సంఘం బ్యాంకు అక్కౌంటులో ఉంటాయి.